# కేంద్ర మంత్రులను కలిసి లేఖ అందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: స్థానిక రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీలో తన పర్యటన కొనసాగిస్తూ, గురువారం కేంద్ర మంత్రులను కలిసి కీలక లేఖలను అందజేశారు.ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని కి లేఖ అందజేశారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని రఘునాథపాలెం

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం | 5 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 8






# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించాలి
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా చేపట్టిన పునఃనిర్మాణ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం చేపట్టిన ఆధునిక నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ పరిసరాలలో తిరుగుతూ పనుల పురోగతిని మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి మ్యాప్ లను పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాలసిన సౌకర్యాల ఏర్పాట్లలో ఏలాంటి రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ ల ప్రకారం నిర్మాణం

మిగతా 2 లో...



# గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ అంక్షాలు పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: స్థానిక గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఆంక్ష లు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్ష ల నేపథ్యంలో సెప్టెంబర్-06 శనివారం నాడు వాహనదారులు గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు.వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ , ఆర్ అండ్ బి, వైద్య విధ్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు . విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలలో సీసీ కెమెరాలు,బారికేడ్లను ఏర్పాటు చేసి నిరంతరం

మిగతా 2 లో...

# విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఎంచుకోవాలి




- ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్...
- వ్యక్తి మారితే -దేశంలో మార్పు వస్తుంది.. సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్...

కల్లూరు, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి: విద్యార్థి దశలోనే లక్ష్య సాధనను ఎంచుకొని తల్లి దండ్రుల ప్రోత్సలంతో ఉపాధ్యాయులు నేర్పే పాఠాలతో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా భయం వదిలి ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశ అభివృద్ధిలో సమాజానికి నాయకులుగా, సేవకులుగా, మారాలని సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. గురువారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కల్లూరు పాఠశాలలో చదువుతున్న

మిగతా 2 లో...

# పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- లబ్ధిదారుల అనుమతితోనే పశువుల కొనుగోలు చేపట్టాలి
- ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా భీమా సౌకర్యం కల్పించాలి
- పాడి పశువుల రీసైక్లింగ్ పాల్పడకుండా పటిష్ట చర్యలు
- ఇందిరా మహిళ డెయిరీ టీం సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్ని దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: స్థానిక ఇందిరా మహిళ డైరీ లబ్ధిదారులకు స్వయం ఉపాధికి అందించే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మధిర కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో

మిగతా 2 లో...

## కేంద్ర మంత్రులను కలిసి లేఖ అందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(మొదటి పేజీ తరువాయి...)

బ్లాక్ లో గల గిరిజన తండాల పరిస్థితులను వివరిస్తూ, అక్కడ సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రజలు, ముఖ్యంగా వర్షాకాలంలో, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.ఈ పరిస్థితుల దృష్ట్యా ఖమ్మం జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ₹110 కోట్ల అంచనా వ్యయంతో ఒక సమగ్ర సిమెంట్ కాంక్రీట్ డ్రైనేజీ నెట్వర్క్ కోసం డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టర్ డీపీర్ సిద్ధం చేసింది. మున్నేరు వాగులో ఈ వ్యర్థ జలాలను శుద్ధి చేసి వదిలే విధంగా ఒక ఎస్ టి పి ఏర్పాటు చేసి, వర్షపు నీరు కూడా సురక్షితంగా చేరేలా రూపకల్పన చేసినట్టు మంత్రి తెలిపారు.ఈ ప్రాజెక్ట్ ఆమోదం లభిస్తే రఘునాథపాలెం బ్లాక్ లోని 37హాబిటేషన్లలో, ముఖ్యంగా గిరిజన తండాలలో పారిశుధ్య పరిస్థితులు గణనీయంగా మెరుగుపడతాయని, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకే ఈ ప్రాజెక్ట్ ను గ్రామీణ రహదారి కనెక్టివిటీ ప్రోగ్రామ్ కింద కేంద్రం ఆమోదించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

పక్కాగా జరగాలని,రైతులకు ఇబ్బందులు కలగవద్దని మంత్రివర్యులు నిధులు మంజూరు చేశారని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు.రైతుల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతతో పనులు పూర్తి చేయాలని, ఏజేన్సీ వారు అదనపు బృందాలు ఏర్పాటుచేసుకొని, వ్యవసాయ సీజన్ లోగా పనులు పూర్తి చేయాలని అన్నారు.రైతుల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, వివరాలు తెలిపేలాగా ఎల్ఈడీ బోర్డులు, విశాలమైన పెద్ద పెద్ద షెడ్ లు, సరుకు నాణ్యత తెలిపే గ్రెడింగ్ యంత్రాలు,తేమశాతం నిర్ధారించే మిషన్లు, స్వచ్ఛమైన త్రాగునీటి కోసం ఆరు ప్రాంతాలలో ఆర్ఓ వాటర్ ఫ్లాంట్లు,నాలుగు టాయిలెట్ కాంపెక్స్ లు,రైతుల ఆరోగ్య సమస్యలకు హెల్త్ సెంటర్, ఇస్కాన్ సహకారంతో రుచికరమైన భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఎంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

విద్యార్థులకు ఏకం చేసి గురుకుల పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే కే. ఇన్స్పిరేషన్ మరియు ఇగ్నేంట్ ఫౌండేషన్ బృంద నేతృత్వంలో విద్యార్థుల ప్రేరణ కార్యక్రమంలో గురువారం కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ వ్యక్తి మారితే దేశంలో మార్పు వస్తుంది లక్ష్యం సాధించాలి అంటే విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పరచుకొని పట్టుదలతో ముందడుగు వెయ్యాలి ప్రతి ఒక్క విద్యార్థి భయం వదిలి జయం వైపు పయనించాలని తల్లిదండ్రుల పట్ల గౌరవంగా సమాజంలో నైతిక విలువలు వంటివి మనలో ఇమిడినట్లయితే భవిష్యత్తు కాలంలో బంగారు గా మారుతుందని ప్రతి ఒక్కరు విద్యార్థి దశనుండే లక్ష్యసాధన నిర్ణయించుకోవాలని ఒక పట్టుదల ఒక లక్ష్యం ఉన్నప్పుడే మనసులో ఎదుగుదలకు మనసులోని మార్పుకు చదువులపై ఆసక్తిని చూపుతోందని మన నడవడిక మారి చదువుల పట్ల ఆసక్తిగా చూపిస్తూ తల్లిదండ్రులను సమాజంపై అవగాహన కలిగి ఉన్నట్లయితే ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తారని అన్నారు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ కనకదుర్గ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు సత్తుపల్లి అభివృద్ధి ప్రదాత డాక్టర్ దయానంద్ విజయకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని నైతిక విలువలు ప్రేరణ స్టేజి మీద ఎలా మాట్లాడాలి? మనం ఎలా ఉండాలి ఏమి నేర్చుకోవాలి అనే తపన కార్యక్రమాన్ని నేడు పి లక్ష్మారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని లకు నాలుగు గంటల పాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ అంక్షాలు పోలీస్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి...)

పోలీస్ నిఘాలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం డివిజన్ లోని సుమారు ఏడు వందలు గణేష్ విగ్రహాలను రెండు ప్రాంతాలలో నిమజ్జనం చేస్తారనే అంచన వుందని తెలిపారు. సకాలంలో నిమజ్జనం ముగిసేవిధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకొవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ఒక్కొక్క వాహనం వేంటా ఇద్దరని మాత్రమే లోనికి అనుమతించాలని ఆదేశించారు.అన్నివర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరిగేలా తమవంతు సహకారం అందించాలని కోరారు.శోభయాత్రలో సౌండ్ సిస్టమ్ ,డిజెల ,లేజర్ కిరణాలు వినియోగించడం నిషిద్ధమని తెలిపారు, వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తు పానీయాలు సేవించవద్దని నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, నిర్వహులు పూర్తి సహకారం అందించారని అదే స్ఫూర్తితో పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావుతో పాటు సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర కొనసాగించవలసిన మార్గాలు మామిళ్లగూడెం ఏరియా గణేష్ విగ్రహాల ఊరేగింపు మయూరిసెంటర్–కిన్నెర– జడ్పీ సెంటర్ – చర్చి కాంపౌండ్ – ప్రకాష్ నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి. ఆర్టిఏ కార్యాలయం,బ్యాంక్ కాలనీ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లందు X రోడ్డు– జడ్పీ సెంటర్– చర్చి కాంపౌండ్– ప్రకాష్ నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.రోటరీ నగర్, ఇందిరానగర్ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు మమత ఎక్స్ రోడ్ వి ఆర్ కె సిల్క్స్– ఇల్లందు X రోడ్ – జడ్పీ సెంటర్– చర్చి కాంపౌండ్ – ప్రకాష్ నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.కస్బాబజార్ మరియు కమాన్ బజార్ ప్రాంతంలో గణేష్ విగ్రహాల ఊరేగింపు చర్చి కాంపౌండ్ ప్రకాష్ నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. గొల్లగూడెం మరియు శ్రీ నగర్ కాలనీ – లకారం ట్యాంక్ బండ్ ప్రాంతం నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు ట్యాంక్ బండ్– టాటా మోటార్స్–చెర్వుబజార్– చర్చి కాంపౌండ్– ప్రకాష్ నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్ శ్రీరామ్ హిల్స్, ముస్తఫానగర్ ప్రాంతం నుంచి గణేష్ విగ్రహాల ఊరేగింపు ముస్తఫానగర్– చర్చి కాంపౌండ్– ప్రకాష్ నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్ ఖమ్మం వైరా రోడ్డు ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు జడ్పీ సెంటర్ చెర్వుబజార్– చర్చి కాంపౌండ్– ప్రకాష్ నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్ సారథినగర్ గాంధీ చౌక్ ప్రాంతం గాంధీ నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు గాంధీ చౌక్– నాయుడు సిల్క్స్ టి ఎస్ ఆర్ రోడ్– గుంటిమల్లన్న – ట్రంక్ రోడ్– నయాబజార్ మున్నేరు నిమజ్జనం పాయింట్ గణేష్ నిమజ్జనం ఆనంతరం వాహనాల తిరుగు ప్రయాణం మున్నేరు – పంపింగ్ వెల్ రోడ్డు – త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ – హరకర బావి సెంటర్ –మూడు బోమ్మల సెంటర్ –బోస్ బోమ్మ సెంటర్ – చర్చికంపౌండ్ రూట్ నెంబర్ మున్నేరు – పంపింగ్ వెల్ రోడ్డు – త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ – హరకర బావి సెంటర్ –మూడు బోమ్మల సెంటర్ –బోస్ బోమ్మ సెంటర్ – చర్చికంపౌండ్ జడ్పీ – ఇల్లందు x రోడ్డు – ఎన్టీఆర్ సర్కిల్ లేదా మమత సర్కిల్ మీదుగా వెళ్ళగలరు.రూట్ నెంబర్ ప్రకాష్ నగర్ మున్నేరు – సెయింట్ జోసెఫ్ సెంటర్ – చర్చి కంపౌండ్ ప్రకాశ నగర్ బ్రిడ్జి మరియు కాల్వఒడ్డు బ్రిడ్జిల ద్వారా ఇరువైపులా అన్నిరకాల వాహనాల రాకపోకలు గణనాదుల నిమజ్జన కార్యక్రము పూర్తయ్యేవరకు నిషేదము రాపర్థినగర్–కరుణగిరి బ్రిడ్జి ద్వారా సాధారణ వాహనములను మాత్రమే అనుమతించబడును కావున ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని విజ్ఞప్తి.మయూరి బ్రిడ్జి మీద నుంచి నిమర్జనం సమయంలో వాహనాల రాకపోకలు నిషేధం మరియు గణనాదుల ఊరేగింపు మయూరి బ్రిడ్జి మీదుగా అనుమతించబడదు.నిమజ్జనం అనంతరం రాపర్తి నగర్, న్యూ బస్టాండ్,ఎన్టీఆర్, మమత వైపు వెళ్ళు వాహనాలు నెహ్రు సర్కిల్ నుంచి ఎఫ్ సి ఐ గొదాం ల మీదుగా అనుమతి లేదు. అట్టి వాహనాలు కాలవొడ్డు, త్రి టౌన్ పోలీస్ స్టేషన్, మిర్చి మార్కెట్, చర్చ్ కాంపౌండ్, చెరువుబజార్, జడ్పీ, ఇల్లందు X రోడ్డు మీదుగా వెళ్ళగలరు. ఖమ్మం రూరల్ మండలం నుండి గణేష్ విగ్రహాల నిమజ్జనం పాయింట్ మరియు వచ్చే మార్గాలు నాయుడుపేట, జలగంనగర్, పెద్ద తండా,సాయిప్రభాతనగర్, సాయి గణేష్ నగర్, సూర్య నగర్,కరుణగిరి,రాజీవ్ గృహకల్ప,ఏదులాపురం,ముత్తగూడెం, రెడ్డిపల్లి ప్రాంతములోని గణనాదుల నిమజ్జనము నాయుడుపేటవైపు ఏర్పాటు చేసిన మున్నేరు నది రాంప్ ద్వారా నిమజ్జనం చేయవలెను . రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తీర్థాల, మంగళగూడెం, మద్దివారిగూడెం,పోలిశెట్టిగూడెంగూడూరుపాడు,తనగంపాడు, కస్న తండ, కాచిరాజుగూడెం, ఎంవి పాలెం, ఆరెకోడు, ఆరెకోడు తండ,వల్య తండ,పిట్టలవారిగూడెం, పోలేపల్లి,గోల్లపాడు ,పల్లెగూడెం గ్రామాల గణనాదులు తీర్థాల వద్ద మున్నేరులో నిమర్జనం చేయవలెనని అన్నారు.

## పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

(మొదటి పేజీ తరువాయి...)

మధిర నియోజకవర్గం లో 5 మండలాలలో పైలట్ ప్రాజెక్టు గా అమలులో భాగంగా ఇందిరా మహిళ డెయిరీ పాడి పశువుల కోనుగొలు టీం సభ్యులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొని, కమిటి సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంలో మొత్తం 20 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 40 వేల పాడి పశువులు పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటి విడత క్రింద సెప్టెంబర్ 6 నాడు పశువుల కొనుగోలు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు.ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ఆరంభం నుంచి కట్టుదిట్టంగా జరగాలని,ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు.పశువుల కొనుగోలు కోసం 10 బృందాలు ఏర్పాటు చేశామని,ప్రతి బృందంలో 6 మంది సభ్యులు ఉంటారని అన్నారు.పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు.పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించి డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పనిసరిగా భీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని, ఎక్కువ పశువులు ఒకే వాహనంలో రవాణా చేయరాదని అన్నారు.పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని,పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని,ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు.పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించుకుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల గ్రౌండింగ్ చేసిన తర్వాత యూసి, ఫోటో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డీఏ ఎన్. సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి , మధిర తహసీల్దారు మండల రాంబాబు,మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఎంపీడివోలు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరి రక్తదానం వల్ల ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** గురువారం ఉదయం 11.00 గంటలకు ముస్తఫా నగర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వద్ద వికాస తరంగిణి, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి,మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ పోనుకొల్లు నీరజ కలిసి ప్రారంభించారు. డి.ఎం.హెచ్.ఓ.డా.బి.కళావతి బాయి మాట్లాడుతూ మనం మన జీవిత కాలంలో చేసే దానాలలో అత్యంత విలువైన దానం రక్తదానం. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తదానం వల్ల ముగ్గురి ప్రాణాలను బ్రతికించవచ్చు. రక్తదానం ద్వారా స్వీకరించిన రక్తాన్ని ఉపయోగించడానికి ముందు రక్తకేంద్రం లో అనేక పరీక్షలు నిర్వహిస్తారు . క్రమం తప్పకుండా రక్తదానం చేయడం వల్ల రక్తదాతలు తీవ్రమైన వ్యాధుల నుండి బయటపడవచ్చు. ప్రమాదాలు జరిగినప్పుడు, శస్త్రచికిత్సలు చేయవలసి వచ్చినప్పుడు, గాయాల ద్వారా రక్తం పోయినప్పుడు, రక్తహీనత మొదలైన వాటికి చికిత్స చేయడానికి, హీమోఫిలియా, సికిల్ సెల్, తలసేమియా పేషంట్లకు రక్తం చాలా అవసరం వుంటుంది కాబట్టి ఇలా రక్తదాతలు ముందుకువచ్చి అవసరంలో వున్న వారికి ఆదుకోవాలని, మీ వల్ల ఆ వ్యక్తులు ప్రాణాపాయం నుంచి కాపాడబడుతారని, ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు, వికాస తరంగిణి సంస్థ చైర్మెన్ పోలా శ్రీనివాస్, రెడ్ క్రాస్ అధ్యక్షులు చంద్ర మోహన్,కార్యదర్శి సూర్యప్రకాశ్,ముస్తఫానగర్ మెడికల్ ఆఫీసర్ డా.రమేష్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా ముస్తఫానగర్ మెడికల్ ఆఫీసర్ డా.రమేష్ కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయగా సిబ్బంది చామంతి, ప్రసాద్, శైలజ కూడా రక్తదానం చేశారు. ఈరోజు రక్తదాతల నుండి 38 యూనిట్ల రక్తం సేకరించామని రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి సూర్యప్రకాశ్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు, హెచ్.ఈ.ఓ. సత్యనారాయణ, హెల్త్ ఎడుకేటర్ ఖాదర్ బీ, లాబ్ టెక్నీషియన్స్ వీరబాబు, నర్సింగ్ ఆఫీసర్ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రెక్కీ నిర్వహించారు దర్జాగా దోచుకెళ్లారు

- రూ..8లక్షల విలువచేసే బంగారం,30వేల నగదు, వెండి అపహరణ.
- పట్టపగలు, 25 నిమిషాల్లోనే చోరీ





**సత్తుపల్లి సెప్టెంబర్04(ప్రజా జ్యోతి)** రెక్కీ నిర్వహించారు దర్జాగా దోచుకెళ్లారు అంతా 25 నిమిషాలు వ్యవధిలోనే పట్టపగలే చోరీ చేసిన సంఘటన పట్టణంలోని నేతాజీ రోడ్ లో గురువారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం 15 బెటాలియన్ లో ఏఎస్ఐ గా పనిచేస్తున్న బానోత్ రవీందర్,అరుణ దంపతులు బుధవారం సుజాతనగర్ పరిధిలోగల కొమ్ముగూడెం సొంత పని నిమిత్తం వెళ్లి సాయంత్రానికి తిరిగి ఇంటికి చేరుకున్నారు. గురువారం ఆయన డ్యూటీ నిమిత్తం వెళ్ళగా,అతని భార్య అరుణ వినాయక మండపాలలో అన్నదానం జరుగుతుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో భోజనానికి వెళ్లి 12:30తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి గడి ఊడదీసి ఉండటం,బీరువా తెరిచి ఉండటంతో ఆమె భర్త వచ్చినాడని లోపలికి వెళ్లి చూడగా చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే భర్తకు సమాచారం ఇవ్వటంతో బీరువా పగలగొట్టి బంగారు నగలు నెక్లెస్,చైన్లు,లాకెట్, మాటీలు,ఉంగరాలు, వెండి వస్తువులు, నగదు 30వేలు అపహరణకు గురైనట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు. అయితే బుధవారం ఇద్దరు యువకులు హెల్మెట్ ధరించి ఆ వీధిలో రెక్కీ నిర్వహించారని, ఆ ధోరణి లోనే చోరీ చేశారని నేతాజీ రోడ్డు వాసులు తెలుపుతున్నారు. యువత డ్రగ్స్ కు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నారని వాపోతున్నారు.

## గణేశునికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నేత ఏరువా గోపాలరావు దంపతులు

- వెంకటాపురం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం



**తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలంలోని వెంకటాపురం గ్రామంలో గ్రామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏరువా గోపాలరావు, లక్షి దంపతులు పీటలపై కూర్చున్నారు. లంబోదరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పీటలపై కూర్చొని పూజలు చేశారు. గురువారం అన్నదాన కార్యక్రమాన్ని గోపాలరావు చేతుల మీదుగా ప్రారంభించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శివరాత్రి నరసింహారావు, ఈలప్రోలు వెంకటేశ్వరావు, ఏనుగు రామారావు, పోలేపల్లి రామకృష్ణ, ఏరువా అప్పారావు, మోత్కూరి మల్లాచారి, ఏరువా సీతారామారావు, ఈలప్రోలు లక్ష్మణరావు, షేక్. మస్తాన్ జానీ, షేక్ పెద్ద సైదా, మహిళా భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పుల్లయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు



**తల్లాడ, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి ):** పెనుబల్లికి చెందిన బెజవాడ పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు (బీవీ) హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, నాయకులు వివి రమేష్, కాకా వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## నారాయణపురంలో అన్నదానాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి



**తల్లాడ, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో రామాలయం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజుల నుంచి గణేశునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన గ్రామస్తులు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేశుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు వేమిరెడ్డి నాగిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి రెడ్డి, రామకృష్ణారెడ్డి, డిడిమల్ల కిషోర్ రెడ్డి, నంబూరు కనకదుర్గ ప్రసాద్, మహిళా భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో పేదలకు విద్య దూరమా

- కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలను తరలిస్తే ఆందోళన తప్పదు
- గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు
- ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్
- ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతి

**కల్లూరు సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ను సత్తుపల్లి కి తరలింపు విరమించుకోకపోతే ఆందోళన తప్పదని ఏ ఐ ఎస్ ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక కల్లూరు ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ కల్లూరు డివిజన్ కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారుగా వందమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు విద్యా సంవత్సరం ప్రారంభమైన అప్పటి నుంచి ఆశ్రమ పాఠశాలలో తరచుగా ఇప్పటికి మూడుసార్లు ఫుడ్ పాయిజన్ అవడం బాధాకరమన్నారు విద్యార్థుల పట్ల ఆశ్రమం పాఠశాల వార్డెన్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ డి డి పర్యవేక్షణ లోపంతో ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం అవుతున్నాయన్నారు. ఐ టీ డీ ఓ పి ఓ ఆగస్టు నెల మొదటి వారంలో ఆశ్రమం పాఠశాలను సందర్శించి ఆశ్రమ పాఠశాల మరమ్మత్తుల కోసం సుమారుగా పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న అని చెప్పి వెళ్లిన రెండు రోజుల కి ఖమ్మం జిల్లా గిరిజన డిప్యూటీ డైరెక్టర్ కల్లూరు ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లికి తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గల కారణాలను సమీక్షించకుండా కల్లూరు డివిజన్ కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లి కి తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కల్లూరు లోనే గిరిజన ఆశ్రమ పాఠశాలను కొనసాగించాలని పాఠశాల మరమ్మతుల కోసం కేటాయించిన 10 లక్షల రూపాయలను దసరా సెలవుల్లో మరమ్మతులు చేయాలని అన్నారు సత్తుపల్లికి తరలించాలని ఆలోచనలను విరమించుకోకపోతే ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు సిపిఐ కల్లూరు మండల కార్యదర్శి దామాల దయాకర్ ఏ ఐ ఎస్ ఎఫ్ కల్లూరు డివిజన్ నాయకులు సందేశ్ తనీష్ పాల్గొన్నారు.




## పలు వినాయక విగ్రహాలకు ముఖ్యఅతిథిగా ముకుంద చారిటబుల్ ట్రస్ట్ అధినేత చెరుకూరి రాజి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం స్థానిక ప్రకాష్ నగర్,శ్రీనివాస్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ముఖ్యఅతిథిగా ముకుంద చారిటబుల్ ట్రస్ట్ అధినేత చెరుకూరు రాజీని ఆహ్వానించి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను ముఖ్యఅతిథిగా గా పిలిచిన అందరికీ ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదములు.సేవ చేయటంలో నాకు ఎంతో ఆనందం తృప్తి ఉంటుంది.అనాధలకు,నిరుపేదలకు, అభాగ్యులకు, దేవుని కార్యక్రమాలకు ముకుంద చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం చేయటంలో ముందు ఉంటానని అన్నారు. అదే విధంగా నగరంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటు భక్తిశ్రద్ధలతో భజనలు, ప్రార్థనలు పూజలు చేస్తున్న భక్తులకు నా హృదయపూర్వక ధన్యవాదములు.డివిజన్ ప్రజలకు,విగ్రహాల దాతలకు,ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని నా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు,రాజకీయ నాయకులు,ప్రముఖులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాకల గూడెంలో వినాయక పూజలు అన్నదానాలు





**సత్తుపల్లి సెప్టెంబర్04(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని పాకలగూడెం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం విజయవంతం చేసిన గ్రామస్తులకు అభినందనలు అదే విధంగా నిమజ్జనం రోజు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో పూజలు చేసి నిమజ్జనం ఏ ఇబ్బంది లేకుండా జరిపించాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మలిశెట్టి శ్రీనివాసరావు, జగ్గారావు, వీరబాబు,చిన్నంశెట్టి మాధవరావు,రాఘవరావు, చెన్నారావు,వరప్రసాద్, మోరంపూడి నాని,పాలేపు నరసింహారావు, భక్తులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 6న మద్యం దుకాణాలు, బార్ & రెస్టారెంట్లు బంద్

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఈ నెల 6న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 6 శనివారం మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6,ఉదయం 6.00 గంటల నుండి సెప్టెంబర్ 7, ఉదయం 6.00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు మద్యం దుకాణాలు మద్యం సరఫరా చేసే బార్ & రెస్టారెంట్లు, క్లబ్‌లు, హోటళ్ళు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్‌నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# కంచర్ల జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు సన్నిహితుల అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు ముదిరెడ్డి కేశవరెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, మల్సూర్, కనతాల నాగయ్య, శేఖర్ రెడ్డి, కొండా మహిపాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గోపి మరియు జజ్జులరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఐ లేక అవస్థ పడుతున్న ప్రజలు



**కారేపల్లి, సెప్టెంబర్ 4,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ లేకపోవడంతో పనులు కాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలో ఇద్దరు ఆర్ఐలు విధులు నిర్వహిస్తుండగా ఆరు నెలల కిందట ఒక రెవిన్యూ ఇన్స్పెక్టర్ బదిలీపై వెళ్ళాడు.దాంతో ఉన్న ఒక్క ఆర్ఐ విధుల్లో ఉంటూ పనులు పెండింగ్ లో లేకుండా చూసుకుంటున్నాడు.ఇటీవల ఉన్నతాధికారుల ఆదేశాలతో ఉన్న ఒక్క ఆర్ఐ ఖమ్మం కలెక్టరేట్ కి డిప్టేషన్ పై వెళ్లగా మండల నలుమూలల నుండి వివిధ గ్రామాల నుండి పలు పనులపై ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాసిల్దార్ కార్యాలయం నుండి ఎటువంటి సర్టిఫికెట్ లు జారీ చేయాలన్న ఆర్ఐ క్షేత్రస్థాయి పరిశీలన, ధ్రువీకరణ తప్పనిసరి అవసరం ఉంటుంది.కొద్ది రోజులుగా ఆర్ఐ అందుబాటులో లేకపోవడం వల్ల పనులు కాక దరఖాస్తుదారులంతా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.తహసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ ఇక్కడ విధుల్లో చేరి కొద్ది రోజులు మాత్రమే కావడంతో మండలంపై పూర్తి అవగాహన లేకపోయింది.మరొకవైపు అత్యవసరంగా సర్టిఫికెట్లు అవసరం ఉన్నవారు సకాలంలో చేతికందకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సింగరేణి (కారేపల్లి )మండల తాసిల్దార్ కార్యాలయానికి శాశ్వత(పూర్తి బాధ్యతలు కల్పించబడిన )రెవిన్యూ ఇన్స్పెక్టర్ను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# జీళ్ళచెరువు మందుల బజార్ లో 48 రకాల నైవేద్యాలతో వినాయకుడికి పూజలు

**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని మందులబజార్ లో గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు గురువారం సెమిఅష్టోత్తర పూజ చేశారు. సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఎల్లమ్మ, కమిటీ సభ్యులు..పీటల మీద కుర్చొని 48 రకాల వంటలు, పిండివంటలు, స్వీట్లు, కూరలు నైవేద్యాలతో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ పూజలు చేసి ఆశీర్వదించారు. పదుల సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు.

> అన్నదానం ప్రారంభించిన ఇంటూరి శేఖర్ రావు



జీళ్ళచెరువు గ్రామంలోని మందుల బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఇంటూరి శేఖర్ రావు, సంధ్య దంపతులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. మందుల బజారు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 1000మందికి అన్నదానం చేశారు. గ్రామం మొత్తం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య,ఎల్లమ్మ దంపతులు, గాదే వెంకటేశ్వరావు, పోటు వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీకాంత్, పెంద్ర ప్రసాద్, గుమ్మడెల్లి నరేష్, జి వీర బాబు, వెంకటేశ్వర్లు, ఉపేందర్,



ఉప్పయ్య, హరీష్, వెంకన్న, జి. వెంకన్న, రిక్కి, రమేష్, సత్యం, గురువులు, పెద్ద గురువులు, వాడపల్లి గోపాల్, తరుణ్, చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు



**కారేపల్లి, సెప్టెంబర్ 4,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల విద్యాశాఖ అధికారి జయరాజు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తారీఖున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరపవలసిన కార్యక్రమాలను శుక్రవారం ప్రభుత్వం సెలవు ప్రకటించటం వలన గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు పాటల పోటీలు, చిత్రలేఖనం, ఏకపాత్రాభినయం , కవితల పోటీలను ప్రాథమిక పాఠశాల కారేపల్లి నందు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా పాటల పోటీ–ప్రథమ బహుమతి:A. శ్యామల, Mpps కారేపల్లి. కవితల పోటీ – ప్రథమ బహుమతి:Y. పద్మ,Zphs కోమట్ల గూడెం.చిత్రలేఖనం – ప్రథమ బహుమతి:B. రామకోటి,Mpps విశ్వనాథపల్లి.ఏకపాత్రాభినయం –ప్రథమ బహుమతి:B. శ్రీనివాస్ రావు, Ups పొలంపల్లి గేట్ తండా. అదేవిధంగా సింగరేణి మండలం లో పనిచేసి ప్రమోషన్ పై వేరే మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం సెప్టెంబర్ 4వ తేదీ లోపు పదవీ విరమణ పొందే ఉపాధ్యాయులను కూడా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ విశ్వనాథపల్లి ప్రధానోపాధ్యాయురాలు ఏ పద్మ, జడ్.పి.హెచ్.ఎస్ కోమట్లగూడెం ప్రధానోపాధ్యాయురాలు టి శారద, ప్రాథమిక పాఠశాల పేరుపల్లి LFL హెడ్మాస్టర్ , ,బి శ్యామ్ లాల్, ఎల్. లక్ష్మణ్ స్ట్రాంగ్ టీచర్, యూనియన్ బాధ్యులు బి పాపాలాల్, అజ్మీరా వీరు నాయక్, వి మంగీలాల్, బి మంజిలాల్, మంద రాములు, బి శ్రీనివాసరావు,మల్లం హరీష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిఆర్పిలు, ఎం ఐ ఎస్ ,సి సి ఓ తదితరులు పాల్గొన్నారు.

# రేలకాయలపల్లి వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**కారేపల్లి, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి:** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అంది ఇవ్వాలని నిత్యవసర వస్తువుల తుప్పు పట్టకుండా భద్రత కల్పించాలని పాఠశాల సిబ్బంది, వార్డెన్ కి ఎంపీడీవో సూచనలు చేశారు.సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి గిరిజన సమీకృత బాలుర వసతి గృహాన్ని స్థానిక ఎంపీడీఓ శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ లోని నిత్యవసర వస్తువుల సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. సరుకులను అభద్రతగా నిల్వ చేయడంపై హెచ్ఎం డి.భిక్షం (ఇన్చార్జి వార్డెన్ )ను మందలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం, కూరలు రుచికరంగా లేవన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు.పాఠశాలలో 149 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా 89 మంది మాత్రమే హాజరయ్యారు. పాఠశాల, వసతి గృహం భవనంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం, ఫ్యాన్లు నిరుపయోగంలో ఉండడాన్ని గమనించి కారణం అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అన్ని రకాల వసతులు, సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఎన్ఆర్ఆజీఎస్ టీఏ నాగేంద్రబాబు ఉన్నారు.

# మిరాకిల్ మైండ్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు

**సత్తుపల్లి సెప్టెంబర్04(ప్రజా జ్యోతి )** స్థానిక సత్తుపల్లి పట్టణంలో ఉన్న మిరాకిల్ మైండ్ పాఠశాల ఆవరణంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ముందస్తుగాఉపాధ్యాయుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించి,ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల చైర్మన్ డెన్ని ఇస్రాయెల్,డైరెక్టర్,ప్రిన్సిపాల్ ఎం రత్నాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకుహైలైట్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా సర్వేపల్లి జయంతిఆచార్యుడిగా అనేక ప్రముఖ విద్యా సంస్థల్లో సేవలుస్వతంత్ర భారత తొలి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలుఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన ఆచార్యులు,మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆయన తెలుగు వారు కావడం మనందరికీ గర్వకారణం. ఆయన




పుట్టిన రోజైన సెప్టెంబర్ 5న ఏటా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం. నాలుగు దశాబ్దాల పాటు ఆయన ఉపాధ్యా వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారు. ఎదుటివారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా,వాచా,కర్మనా నమ్మి, ఆచరించిన వ్యక్తి, కష్టమైన అంశాన్ని కూడా విద్యార్థులకు అతి సులభంగా బోధించేవారాయన. ఉపాధ్యాయుడి బాధ్యత ఎప్పుడూ గురుతరమైనదే. అలాంటి బోధనావృత్తికి తలమానికంగా నిలిచిన సర్వేపల్లి గురించి సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీ. దూరంలోని తిరుత్తణిలో జన్మించారు. ఇది తిరుపతి సమీపంలో ఉంది. ఆయన తల్లిదండ్రులు సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ. వీరాస్వామి నాటి జమీందారీ వద్ద తహసిల్దార్ గా పనిచేసేవారు. వీరి మాతృభాష తెలుగు, సర్వేపల్లి బాల్యం,పాఠశాల విద్యాభ్యాసం తిరుత్తణి, తిరుపతి లోనే గడిచిపోయాయి.అదేవిధంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

# గురుకుల పాఠశాలలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**కల్లూరు సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** మొక్కలు నాటితే జీవకోటి మనుగడకు ఆహ్లాదంగా పచ్చని మొక్కలతో పరిసర ప్రాంతాలు పచ్చగా ఉంటాయని సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మట్టా దంపతులు మొక్కలు నాటి ప్రతి ఒక్కరు మీ ప్రాంతాలలో మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలని పల్లెలు పచ్చంగా ఉండాలని కల్లూరు మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి హరితహారం లో భాగంగా పర్యావరణాన్ని పచ్చదనం చేసేలా మొక్కలు విరివిగా నాటాలని పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకంతో ఇందిరమ్మండ్లను లబ్ధిదారులకు అందించి వారి జీవితాలలో వెలుగులను నింపిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మహిళలకు వరాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నేడు ప్రజా సమక్షంలో ఉమ్మడిగా కల్లూరు మండల వ్యాప్తం గా గృహప్రవేశాలను నిర్వహించేందుకు సన్నతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తాసిల్దార్ పులి సాంబశివుడు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాగా నేర్జా దేవి, కల్లూరు ఎస్సై డి. హరిత, ప్రిన్సిపల్ కనకదుర్గ, మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే, మట్టా



**సత్తుపల్లి సెప్టెంబర్04(ప్రజా జ్యోతి )**మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల వడ్డెర సంఘం ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వినాయక ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో గణనాధుని పూజిస్తున్నారని, వందల మంది భక్తులు అన్నదానంలో పాల్గొనటం అభినందనయంగా ఉందని అన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ జన్మదిన వేడుకలు




**కల్లూరు సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** పట్టుదల కృషి ఉంటే ఎంతటి లక్ష్యమైన సులువుగా సాధించవచ్చు అని అందుకు నిదర్శనం కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ హరిత అని సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. గురువారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చిన్నారుల నడుమ కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ డి. హరిత జన్మదిన వేడుకలను మట్ట దంపతులు కేకులు కట్ చేసి మిఠాయిలను అందించి కల్లూరు మండల ప్రజల సమక్షంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజాదేవి, ప్రిన్సిపల్ నాగరత్నం, వైస్ ప్రిన్సిపల్ పద్మ, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, ఆళ్లకుట నరసింహారావు, జంగం నరసింహారావు, బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, రాచబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రీచిన్ మీడియా డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం టౌన్ లోని 20 డివిజన్లో నూతనంగా నిర్మించబడిన రీచ్ ఇన్ మీడియా డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీను డాక్టర్ తుమ్మల యుగందర్ ఘనంగా ప్రారంభించారు రీచ్ ఇన్ మీడియా వ్యవస్థాపకులు బంటు చరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియాపై ప్రభావితం చెందుతున్న ఈ రోజుల్లో చిన్న తరహా పరిశ్రమల నుండి పెద్దపెద్ద కంపెనీల వరకు వ్యాపారాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి



తీసుకెళ్తూ వ్యాపారాలను మరింత ముందుకు తీసుకెళ్తూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని అనుసరించి అతి సులభంగా వ్యాపారాన్ని లాభం దిశగా తీసుకెళ్తమని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాళం సతీష్ మహమ్మద్ ఆశ్రిఫ్ తుపాకుల శీను, బెల్లంకొండ వాసు, క్రాంతి కుమార్, తుంపల కృష్ణ మోహన్,ఎల్నాటి కోటి,కమతం రామకృష్ణ,నరాల నరేష్, మోహన్ నాయుడు,పత్తికొండ శ్రీను,చల్లా ప్రతిభారెడ్డి,వంకాయల వేణు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న ఉపాధ్యాయుడికి ఘన సన్మానం




**సత్తుపల్లి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి పంచాయతీలోగల తోగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన పానెం శ్రీనివాసరావు ప్రమోషన్ పొంది,బదిలీపై వెళుతున్న సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు మాట్లాడుతూ మా పాఠశాలకు,విద్యార్థులకు ఎన్నో సేవలు అందించారని, పాఠశాలను ఒక ఉద్యానవనం తయారు చేశారని, నిరుపేదలైన చిన్నారులకు ఎన్నో సహాయ సహకారాలు,దాతల సహకారంతో నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేసిన ఘనత శ్రీనివాసరావుకి దక్కిందని కొనియాడారు. ప్రమోషన్ రావటం అభినందనీయమని, మరెన్నో సేవలు విద్యార్థులకు అందించాలని కోరుకొన్నారు. ఈ కార్యక్రమంలో యన్ రవికుమార్, కందిమల్ల నాగప్రసాద్, షేక్ బడే మియా ఎస్ఎంసి మాజీ చైర్మన్ పాయం బుల్లి బాబు, తల్లిదండ్రులు,విద్యార్థులు ఉన్నారు.

## గురుదేవో మహేశ్వరః' -త్రివేణిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సెప్టెంబర్ 5వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఈరోజు త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వన్ డే టీచర్ లా యాక్ట్ చేసి తోటి విద్యార్థులకు క్లాసెస్ బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడు తూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాల్లో ప్రత్యేక పూజల లో పాల్గొన్న డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం నగరం నవరాత్రుల్లో భాగంగా పలు పూజా కార్యక్రమాల్లో అదేవిధంగా పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నా ప్రముఖ వైద్యులు డాక్టర్ తుమ్మల యుగంధర్ గురువారం పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని అనేక గణేశుడి ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని,ఆయన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పేద ప్రజలకు ఉచితంగా భోజనం అందించారు.ప్రజలు,సేవా కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకాలతో స్వాగతించారు.ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ఈ పవిత్ర వినాయక చవితి రోజున గణపతి బప్పాను దర్శించుకోవడం, అలాగే సమాజానికి సేవ చేయడం ద్వారా ఎంతో ఆనందంగా ఉంది. ఈ పండుగ అందరికీ ఆనందం, శాంతి,సంపద తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను." అన్నారు.


## దొంగలను పట్టుకున్న పోలీసులు

**కారేపల్లి, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలలో గత కొన్ని రోజులుగా మేకలు గొర్రెలు కోళ్ల దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయి గురువారం ఆ దొంగలను పట్టుకొని కేసు నమోదు చేశామని కారేపల్లి ఎస్ఐ బి గోపి అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్థానిక సీఐబి తిరుపతిరెడ్డి ఆదేశానుసారం గురువారం సింగరేణి మండల పరిధిలోని ఓసి ప్రాంతంలో నేను మా సిబ్బంది ఓంకార్, శ్రీనివాస్, సీతారాములు తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదలో ఒక ఆటో, రెండు సైకిళ్ళు మోటార్లు వచ్చినాయి. వారిని ఆపి పరిశీలించగా ఆటోలో ఒక గొర్రె పోతు ఉన్నది. వారిని విచారించగా మేము గత కొన్ని రోజులుగా మండలంలోని పలు గ్రామాలలో గొర్రెపోతులు, మేకలు, కోళ్లు దొంగిలించకెళ్ళి ఇల్లందు, టేకులపల్లి ఇతర మండలాల్లో అమ్ముతున్నామని ఒప్పుకున్నారు. వారిని రెండు సైకిల్ మోటార్లు, ఆటోను స్టేషన్కు తరలించి వారిపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.



## కవిత రాజీనామాతో పార్టీకి ఎటువంటి నష్టం లేదు

- టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు



**తల్లాడ(వైరా), సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):** కవిత సస్పెండ్ తో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు పేర్కొన్నారు. కవిత సస్పెన్షన్ పై కట్ట కృష్ణార్జునరావు స్పందించారు. కొంతమంది డైరెక్షన్లో కవిత ఆరోపణలు చేస్తూ వస్తోందన్నారు. కవిత వెనుక ఎవరెవరు ఉన్నారో ప్రజలందరికీ అర్థం అవుతోందన్నారు. కేసీఆర్ కు రక్త సంబంధీకులైనా, పార్టీ నాయకులైనా ఎవరైనా ఒక్కటేనని పార్టీకి వ్యతిరేకంగా లైన్ దాటిన వారిపై చర్యలు తీసుకోవడం సమర్థనీయమేనని అన్నారు. మరోసారి కేసీఆర్ సీఎం కావాలని రాష్ట్రంలోని ప్రజలు భావిస్తున్న తరుణంలో కవిత వ్యాఖ్యలు సరైనవికాదన్నారు. ఇరవై నెలలుగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై హరీష్ రావు, కేటీఆర్ పోరాడుతున్నారన్నారు. అలాంటివారిపై కవిత విమర్శలుచేయడం సరికాదు అని కట్టా కృష్ణార్జునరావు అన్నారు.

## యువ ఆపదమిత్ర శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

- ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో బాధితులకు అండగా నిలబడండి
- చింతల అన్వేష్ డిప్యూటీ డైరెక్టర్మై భారత్, మేర యువ భారత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ, మేరా యువ భారత్ వారి ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహ కల్గిన యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లుగా మేరా యువ భారత్ ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఓ ప్రకటనలో తెలిపారు.సమాజం వరదలు, కరువు, భూకంపాలు,కరోనా వంటి విపత్కర సమయంలో ఆపత్కాలంలో ఉన్నప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి భద్రతా దళాలకు అండగా ఉండటానికి యువతను సుశిక్షితులను చేసే అద్భుతమైన కార్యక్రమం ఇదని వెల్లడించారు.వారం రోజుల పాటు ఖమ్మం లో జరిగే ఈ శిక్షణ శిబిరం అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని,ఆపత్కాలంలో ఉపయోగకరంగా ఉండే ఒక ఎమర్జెన్సీ కిట్ తో పాటు, శిక్షణ పొందినట్లు ప్రభుత్వ సర్టిఫికెట్ కూడా ఇస్తుందని తెలిపారు.దరఖాస్తు చేసుకోవాల్సిన వారి అర్హతలు ప్రభుత్వం జారీచేసిన అడ్రెస్ ప్రూఫ్ లో ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలి.వయస్సు 18 – 40 ఏళ్ల మధ్యలో ఉండాలి.విద్యార్హత కనీసం 7 వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉండాలి.దరఖాస్తుకు ఈ నెలచివరి తేదీ సెప్టెంబర్ 8 గ్రామాల్లోని యువత,విద్యార్థులు,యువజన సంఘాల సభ్యులు పెద్దఎత్తున నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆదర్శ ఉపాధ్యాయుడు ఆదర్శమైన బోధన

- ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం
- నిరంతర విద్యార్థి
- వినూత్న బోధనలో మేటి
- పెసర ప్రభాకర్ రెడ్డి
- 2014 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత






**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెం లో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డి సైన్స్ టీచింగ్ త్రు ఎక్స్పరిమెంట్స్ అండ్ ప్రాజెక్ట్స్ – ప్రయోగాలు, ప్రాజెక్టులు, క్షేత్ర పరిశీలన, డిసెక్షన్ల ద్వారా వినూత్న రీతిలో విద్యాబోధన చేస్తూ గత సంవత్సరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనారు.
బోధనాభ్యసన ప్రక్రియలలో అవసరమైన ప్రతి చోట లెర్నింగ్ బై డూయింగ్ అనే పద్ధతిని పాటిస్తూ అవసరమైన చోట డిజిటల్ బోధనలను బోధనాభ్యసన ప్రక్రియలలో అనుసంధానం చేస్తూ బోధించడం ద్వారా వివిధ రకాల విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. పాఠ్య పుస్తకాల పైన గల క్యూఆర్ కోడ్స్ ని స్కాన్ చేయించడం ద్వారా పాఠ్యపుస్తకంలో ఉన్నటువంటి డిజిటల్ కంటెంట్ను పూర్తిస్థాయిలో విద్యార్థులు వినియోగించుకునేలా అవగాహన పరుస్తున్నారు. అదేవిధంగా పాఠశాల లోని ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను సద్వినియోగపర్చుకోవడం, వినియోగించుకోవడం ద్వారా డిజిటల్ బోధనలను ప్రభుత్వ బడులలో చదువుతున్న పేద విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు.

### వివిధ సహ పాఠ్య కార్యక్రమాలు నిర్వహించడంలో మేటి

ధరిత్రి దినోత్సవం రోజు మొక్కలు నాటించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పైన అవగాహన కల్పించడం, వృక్షా రక్షబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మొక్కలను సోదరులుగా, తోబుట్టువులుగా భావించి వాటి పరిరక్షణకై విద్యార్థులను నడుము కట్టేలా చేయడం, మట్టి విగ్రహాల తయారీ ద్వారా పర్యావరణహిత వినాయక చవితి వేడుకలు నిర్వహించడం, మట్టి ప్రమిదలతో బాంబులు, వాసన, కాలుష్యం లేని దీపావళి నిర్వహించడం,సంక్రాంతి సందర్భంగా సైన్సు రంగోలి వేడుకలు నిర్వహించడం,శ్రావణమాసం సందర్భంగా సైన్స్ మెహిందీ వేడుకలు నిర్వహించడం విద్యార్థులలో సోదర భావం పెంపొందించడం కోసం రక్షాబంధన్ వేడుకలను నిర్వహించడం ద్వారా విద్యార్థులను చైతన్యపరచడం అది ఆయనకే చెల్లుబాటు అవుతుంది.

### మూఢనమ్మకాల నిర్మూలనకై సైన్సు

ప్రయోగాలను విజయవంతంగా విద్యార్థులతో చేయిస్తూ వారిలో అవగాహన కల్పించడం ద్వారా వారిలో శాస్త్రీయ భావనలు పెంపొందిస్తున్నారు. కొబ్బరికాయలు కొడితే పువ్వులు రావడం, నిమ్మకాయ కొస్తే రక్తం రావడం, డ్రాయింగ్ పేపర్ పై నీరు స్ప్రే చేస్తే అక్షరాలు కనిపించడం, లాంటివన్నీ కూడా రసాయన పదార్థాల యొక్క గమ్మత్తులే కానీ మంత్రాలు కావనే విషయాన్ని ప్రయోగాత్మకంగా నిరూపిస్తూ వారిని చైతన్యవంతులు చేస్తున్నారు.

### అత్యంత ప్రతిభావంతమైన మార్గదర్శకులు

విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా, క్రమశిక్షణ రాహిత్యం తగ్గించడం తద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని, నిర్భయంగా పరీక్షలకు సన్నద్ధులు కావడం కోసం తమ ప్రావీణ్యతను ఉపయోగించి కౌన్సిలింగ్ తరగతులు నిర్వహిస్తున్నారు నేషనల్ మెంటరింగ్ మిషన్ మెంబర్గా ఇప్పటి వరకు జాతీయస్థాయిలో ఆరు సెషన్స్ నిర్వహించి 4.7 రేటింగ్ తో అగ్రస్థానంలో కొనసాగుతు,జాతీయ స్థాయి లో నిర్వహించిన అఖిలభారత శిక్ష సమాగం సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి హాజరైనారు.

### ప్రజల భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధి

జాతీయ అవార్డు వచ్చిన తర్వాత కూడా తానే పనిచేస్తున్న తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలకు కమ్యూనిటీ మొబిలైజేషన్ ద్వారా ప్రజల భాగస్వామ్యం ద్వారా పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. జాతీయ అవార్డు వచ్చిన సందర్భముగా వచ్చిన డబ్బులలో 40 వేల రూపాయలను సొంతంగా వెచ్చించి సైన్స్ మెటీరియల్, గ్రంథాలయ పుస్తకాలను సమకూర్చారు. అదేవిధంగా తాను అధ్యక్షులుగా ఉన్న లయన్స్ క్లబ్ నుండి 15 వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ కిట్టును పాఠశాలకు అందించారు. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ అనే సంస్థ ద్వారా 40 వేల రూపాయల విలువ గల గ్రంధాలయ పుస్తకాలను, 10 వేల రూపాయల విలువగల బీరువాను గ్రంథాలయానికి అందించారు. అదేవిధంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా సైన్స్ ల్యాబ్ కోసం రెండు లక్షల రూపాయల హామీని పొంది ఉన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- కూసుమంచి తహసిల్దార్ రవికుమార్.



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** గ్రామాల్లో కొలువైయున్న గణేష్ మండపాల్లోని విగ్రహాలు నిమజ్జనానికి అన్ని గ్రామాల్లో. సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలని, ఎందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. కూసుమంచిలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ పంచాయతీరాజ్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లు తీసుకోవాల్సిన వాటిపై తహసిల్దార్ పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జన కమిటీలు సాయంత్రం నాలుగు గంటల లోపు నిమజ్జనం చేయాలని, నిమజ్జన సమయంలో చిన్న పిల్లలు రాకుండా చూసుకోవడంతో పాటు స్థానిక చెరువుల్లో స్నానాల కోసం దిగటం వంటివి చేయరాదన్నారు. ఊరేగింపు సమయంలో రోడ్ల పైన ఉన్న విద్యుత్ వైర్లను చూసుకొని శోభాయాత్ర నిర్వహించాలని, పాలేరు రిజర్వాయర్ లో గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషేధించడం జరిగిందన్నారు. కనుక ఎవ్వరు అక్కడ నిమజ్జనం చేయడానికి వీలు లేదన్నారు. గ్రామాల్లోని చెరువులు కుంటలు కూడా ఇటీవల వర్షాలకు పూర్తిగా నిండి ఉండడంతో నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలన్నారు. కూసుమంచి గంగాదేవి చెరువు వద్ద మండలంలోని విగ్రహాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్న బారికేటింగ్, గజ ఈతగాళ్లు, లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమజ్జన సమయంలో ఇతరులకు ఇబ్బంది కలుగకుండా భక్తులు సహకరించాలని కోరారు... కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రరావు, ఎస్సై నాగరాజు, కూసుమంచి పంచాయతీ సెక్రెటరీ నీరజ, ఇరిగేషన్ ఫైర్ శాఖలు సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టి ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ యూనిట్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక గురువారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టి ఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో డా.లక్ష్మణ్ భక్తుల సేవాయార్థం స్వామివారి అన్న ప్రసాదములు అందించే దిశగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు క్లైమేట్ ,శేషగిరిరావు, శీలంశెట్టి రమాదేవి తోట గోవిందమ్మ,మాజీ కార్పొరేటర్ లు తోటా రామారావు శీలంశెట్టి వీరభద్రం పాల్గొని భక్తులకు అన్న ప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో ప్రతి ఇంట్లో జరిగే శుభకార్యంలో మొట్టమొదట వినాయకుడి పూజని చేసి జ్ఞానం,సంపద విజ్ఞానం వృత్తి చెందాలని భక్తులు వేడుకుంటారని అటువంటి మహిమగల దేవుడు విఘ్నేశ్వరుడని.వినాయక చవితి అంటే వయసుతో సంబంధం లేకుండా వాడవాడలా వినాయక మండపాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలలో భక్తుల దైవదర్శన నిమిత్తం అనేక కార్యక్రమాలు కుంకుమ పూజ, సరస్వతీ పూజ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఇటువంటి కార్యక్రమాలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొస్తున్నాయన్నారు.ఇటువంటి భక్తి పర్వమైన కార్యక్రమాన్ని నిర్వహించిన డా తోట లక్ష్మణ్ ను అభినందిస్తూ ఆ స్వామి వారి కృపాకటాక్షములతో మనమంతా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరారు.తదనంతరం డా. తోట లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్పొరేటర్ లను శాలువాలతో సత్కరించారు. ఈ దైవభక్తి కార్యక్రమంలో పలు ఉత్సవ కమిటీ సభ్యులు చేతి కృష్ణ, వేల్పుల శీను, చింటూ, వంగాల వెంకట్ ,సంజీవరెడ్డి, నిరంజన్,రియాజ్, రామకృష్ణ, వెంకన్న, శ్రావణ్,బాబా, శివారెడ్డి, కిషన్ నాయక్, అజయ్, మహిళా కమిటీ సభ్యులు ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గురువు వెలుగు,అజ్ఞానంధకారాన్ని తొలగించే దీపం

- ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులది ప్రత్యేక పాత్ర
- ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రజాజ్యోతితో ఎస్సై వెంకన్న



**బోనకల్,సెప్టెంబర్ 4,(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులది ప్రత్యేక పాత్ర ఉంటుదని,జీవితంలో మొదటి గురువు తల్లి ఐతే అక్కడి నుంచి పాఠశాల మొదలు చదువు పూర్తయ్యే వరకు మనకు విద్య నేర్పిన ప్రతి గురువు మన జీవితంలో మన ఎదుగుదలకు కారకులేనని మనకు జ్ఞానాన్ని బోధించి, ముందుకు సాగడానికి సన్మార్గ బోధన చేసేది గురువులు అని ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో పాటు, ప్రస్తుతం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలపారు, ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఎస్సై వెంకన్న "ప్రజాజ్యోతి" తో మాట్లాడుతూ భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినమైన సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన జీవితంలో ఎదుగుదలకు దారి చూపించిన ఆది గురువులైన తన తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు గురించి తన అనుభూతిని పంచుకున్నారు.మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామానికీ చెందిన పొదిలి శ్రీహరి–పద్మల నలుగురు సంతానంలో రెండవ సంతానంగా జన్మించారు,వెంకన్న చిన్నప్పటినుంచి విజ్ఞానం, సాహసం, ధైర్యంతో ముందు కు సాగారు. తన బాల్య విద్యాభ్యాసం ఉప్పరపల్లి గ్రామంలో కొనసాగించగా,ఇంటర్మీడియట్ బైపీసీ, డిగ్రీ బిజెడ్సి వరకూ చదువులో ముందంజలో ఉంటూ మహబూబాబాద్ లో పూర్తి చేశారు. అనంతరం తన గురువు సోమిరెడ్డి ప్రోత్సాహంతో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చేయాలని నిర్ణయించుకొని దానికి ప్రవేశ పరీక్ష కూడా రాసి ఉత్తమ ప్రతిభ కనబరిచారనీ జాయిన్ అయ్యేందుకు కౌన్సిలింగ్ కు వెళుతున్న తరుణంలో ఒక చిన్న సన్నివేశాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు,తన వెనుక నెంబరు గల వీరభద్రం అనే అతను వెంకన్న నీకు మంచి మార్కులు వచ్చాయి,నీకు ఈ సీటు కన్ఫామ్ గా వస్తుంది,నీకు సీటు కేటాయిస్తే నాకు సీటు దొరకదు నీకు మంచి మార్కులు కూడా వచ్చాయి ఇది కాకపోతే నీకు మరొక దాంట్లో సీటు దొరుకుతుంది అని చెప్పడంతో తనకి ఎంతో ఇష్టమైన ఎమ్మెస్సీ సీటును వదులుకొని భూగర్భ శాస్త్ర విజ్ఞానం కోర్సువైపు వెళ్లినట్లు తెలిపారు,తన కోర్సు చదువుకుంటూనే పోటీ పరీక్షలకు సన్నద్ధం కొనసాగించారు, మొట్టమొదటిసారిగా 2009లో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి,మొదటి ప్రయత్నంలోనే కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించారు, అదే క్రమంలో తన తల్లి పద్మ అనారోగ్యరీత్యం మరణించడంతో అప్పటినుంచి తన కుటుంబాన్ని తన చెల్లెలను చూసుకుంటూ ఉద్యోగం కొనసాగించారు, అంతటితో ఆగకుండా 2012 ఎస్సై ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునీ కఠోర శ్రమ చేసినప్పటికీ ఒక్క మార్కు తేడాతో ఆరోజు ఎస్సై ఉద్యోగాన్ని పొందలేక పోయినట్లు గుర్తు చేసుకున్నారు,2012లో వివాహం చేసుకొన్నారు, వివాహం అనంతరం ఆ తదుపరి 2013లో వచ్చిన మరో నోటిఫికేషన్ కు దరఖాస్తు చేసుకొని చివరిసారిగా తను అనుకున్న ఎస్సై ఉద్యోగాన్ని సాధించారు. చిన్నతనం నుండే కష్టాలను అతి దగ్గరగా చూసిన వెంకన్న తనకు ఆరోజు ఎదురైన కష్టాలు,బాధలకు తన ఎదుగుదలతో సమాధానం చెప్పాలని ఒక దృఢ సంకల్పంతో ముందుకు సాగిపోతూ ఏ రోజు వెనకంజ వేయలేదు,తన సంకల్పం ముందు తన లక్ష్యం ఒడిలోకి చేరింది,మనసులో దృఢమైన సంకల్పం ఉంటే, ఎటువంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చునని, అది మనల్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి అని ఎస్సై వెంకన్న తెలిపారు,తనకి కెమిస్ట్రీ,జువాలజీ సబ్జెక్టులు అంటే అమితమైన ప్రేమ అని తెలిపారు, తాను చదువుకునే రోజుల్లో సరైన విద్యుత్ సౌకర్యం లేకపోయినా,ఒక గైడెన్స్ చెప్పే వారు లేకపోయినప్పటికీ తన, కృషీ, పట్టుదల విజయం వైపుగా నడిపాయన్నారు. మన సమస్యలు ఎప్పుడూ మనకి అవరోధాలు కాకూడదని తెలిపారు,సరైన మార్గదర్శకుడు ఉంటే చిన్నదీపం కూడా సూర్యుడిలాగా ప్రకాశించగలదనీ తన జీవితాన్ని చక్కదిద్దిన తన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మరొక్కసారి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,నేటి యువత దృఢ సంకల్పంతో పాటు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిపోతే మనిషి జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు తెలిపారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన

- ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పాలన అందుతోంది: రామసహాయం





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం విస్తృతంగా పర్యటించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత సుజాతనగర్ లోని రైతు వేదికలో సుజాతనగర్,సింగభూపాలెం,గరీబ్ పేట, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. పత్రాలను పంపిణీ చేశారు. ఆ తర్వాత లక్ష్మీదేవి పల్లి లోని గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంపై నిర్మించిన మీటింగ్ హాల్ ను ప్రారంభించారు. లక్ష్మీదేవి పల్లి మండలంలోని అనిశెట్టిపల్లిలో అంగన్వాడి భవనాన్ని, చుంచుపల్లి మండలం ధన్ బాద్ లో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇంకా..చుంచుపల్లి మండలం అంబేద్కర్ నగర్ లో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చుంచుపల్లి మండలం రాంపూర్ లో గ్రామపంచాయతీ కార్యాలయం,విద్యానగర్ కాలనీ బైపాస్ మార్గంలో నర్సింగ్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ఇంకా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారని. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిఖ సంఖ్యలో పాల్గొన్నారు.

# దాసరి రమేష్ కి గురుబ్రహ్మ అవార్డు..

- జయప్రకాశ్ నారాయణన్ చేతుల మీదగా అవార్డు అందజేత..





**తల్లాడ(ఏన్కూరు), సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి న్యూస్);** సమాజసేవ లక్ష్యంగా, గ్రామీణ ప్రాంతంలో అక్షరాష్యతను పెంచుతూ, విద్యార్థులకు పోటీ మరియు ప్రవేశ పరీక్షల కొరకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ, సుమారు 400 మంది విద్యార్థులకు గురుకుల, నవోదయ, స్పోర్ట్స్ తదితర రెసిడెన్సియల్ స్కూల్స్ లలో ప్రవేశాలు కల్పించి విద్యార్థులు ఉచిత విద్యను అభ్యశించుటకు సహకరించిన దాసరి రమేష్ సేవలను గుర్తించిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు గురుబ్రహ్మ అవార్డు కి ఎంపిక చేసి బుధవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, నాంపల్లి లో అతిధులు మాజీ ఐఏఎస్ డా. జయప్రకాశ్ నారాయణన్ ల చేతుల మీదుగా ఎస్ ఆర్ ఎఫ్ అధ్యక్షులు తుమ్మ అమరేష్ అవార్డుని అందజేశారు. దాసరి రమేష్ ని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# గణేష్ నిమగ్నం రోజు.. ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లేవు: నేలకొండపల్లి SI సతీష్



**నేలకొండపల్లి , ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ హెచ్చరించారు.వినాయకుని నిమజ్జన ఊరేగింపు ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన,బైకులతో రేసులు చేసిన,డీజేలను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు.

# ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకోవాలి



**సత్తుపల్లి సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి):** విద్యార్థులలోని వివిధ నైపుణ్యాలను గుర్తించే ఉపాధ్యాయులు మొదట తమ లోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం సత్తుపల్లి పాత సెంటర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు వివిధ అంశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయురాలు శైలకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపిక అయినవారు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పోటీలలో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. మండల స్థాయి విజేతలుగా పాటల పోటీలో దారా ఏసురత్నం (కాకర్లపల్లి ప్రాథమిక పాఠశాల ),చిత్రలేఖనంలో దివి శ్రీనివాస్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సత్తుపల్లి) డైలాగ్ డెలివరీ లో ఎం.లక్ష్మణాచారి(యు.పి.యస్.సిద్దారం)ఎంపిక అయినట్లు ప్రకటించారు. న్యాయనిర్ణేతలు బి.మధుసూదన రాజు, పివియస్.మల్లికార్జున రావులతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బి.నరసింహారావు (టిపిటియఫ్), బి.సుధాకర్ రెడ్డి (పిఆర్టీయు), నిరంజన్ (యుటియఫ్), మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయకుల నిమజ్జనానికి డీజేలకు పర్మిషన్ లేదు

- అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు ఎస్సై కూచిపూడి జగదీష్



**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి :** వినాయకుల నిమజ్జనానికి డీజేలకు పర్మిషన్ లేదని తిరుమలయపాలెం స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. మండల పరిధిలోని ఉన్న డీజే షాపు యజమానులు ఎట్టి పరిస్థితుల్లో డీజే ను ప్రోత్సహించవద్దని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశానుసారం డిజెలకు ఎలాంటి పర్మిషన్ లేదని, గణేష్ మండపాల వద్ద డీజేలు పెట్టవద్దని సూచించారు, వినాయక నిమజ్జనం కార్యక్రమంలో డిజెలు పెట్టవద్దని తెలిపారు. చాలామంది వృద్ధులు వయస్సు పైబడిన వారు డీజే శబ్దాలతో గుండెనొప్పి వచ్చే అవకాశం ఉన్నందున, శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నందున డీజేలు ఉపయోగించవద్దన్నారు. దాని స్థానంలో సాధారణ శబ్దం వచ్చే రెండు బాక్సులను ఉపయోగించాలని సూచించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించిడిజే షాపు యజమానులు సహకరించాలని తెలిపారు. ఎవరైనా డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- కూసుమంచి తహసిల్దార్ రవికుమార్.

**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** గ్రామాల్లో కొలువైయున్న గణేష్ మండపాల్లోని విగ్రహాలు నిమజ్జనానికి అన్ని గ్రామాల్లో. సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలని, ఎందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. కూసుమంచి లోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ పంచాయతీరాజ్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లు తీసుకోవాల్సిన వాటిపై తహసిల్దార్ పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జన కమిటీలు సాయంత్రం నాలుగు గంటల లోపు నిమజ్జనం చేయాలని, నిమజ్జన సమయంలో చిన్న పిల్లలు రాకుండా చూసుకోవడంతో పాటు స్థానిక చెరువుల్లో స్నానాల కోసం దిగటం వంటివి చేయరాదన్నారు. ఊరేగింపు సమయంలో రోడ్ల పైన ఉన్న విద్యుత్ వైర్లను చూసుకొని శోభాయాత్ర నిర్వహించాలని, పాలేరు రిజర్వాయర్ లో గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషేధించడం జరిగిందన్నారు. కనుక ఎవ్వరు అక్కడ నిమజ్జనం చేయడానికి వీలు లేదన్నారు. గ్రామాల్లోని చెరువులు కుంటలు కూడా ఇటీవల వర్షాలకు పూర్తిగా నిండి ఉండడంతో నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలన్నారు. కూసుమంచి గంగాదేవి చెరువు వద్ద మండలంలోని విగ్రహాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్న బారికేటింగ్, గజ ఈతగాళ్లు, లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమజ్జన సమయంలో ఇతరులకు ఇబ్బంది కలుగకుండా భక్తులు సహకరించాలని కోరారు... కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రరావు, ఎస్సై నాగరాజు, కూసుమంచి పంచాయతీ సెక్రెటరీ నీరజ, ఇరిగేషన్ ఫైర్ శాఖల సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** కూసుమంచి ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరస్వామి మాట్లాడుతూ.. గురువు అంటే జ్ఞానాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించే వ్యక్తి అన్నారు. "గు" అంటే అజ్ఞానం, "రు" అంటే నాశనం చేసే తేజస్సు అని అర్థం, కాబట్టి అజ్ఞానాన్ని తొలగించి, వెలుగును ప్రసాదించే వాడు గురువు అన్నారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదన్నారు. విద్యార్థుల పట్టుదలకు, సాధించాలనే తపనకు గురువు మార్గదర్శకం తోడైతే వారు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నా ఒక తరాన్ని ముందుకు నడిపించాలన్నా అది గురువులకే సాధ్యపడుతుందన్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఘనంగా శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే

- విద్యాబుద్ధులునేర్పించి నఉపాధ్యాయురాలిని సన్మానించిన పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్,
- అకడమిక్ డైరెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్




తొలత తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలు కుమారి మేడంకు




ఘనంగా సన్మానించి గురువు పట్లకు తమకు ఉన్న అభిమానాన్ని చాటుకు

**పాలేరు ఆర్సి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్, అకడమిక్ డైరెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ తొలత తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలు కుమారి మేడంకు ఘనంగా సన్మానించి గురువు పట్లకు తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ, ప్రతిక్షణంలోనూ అతను ఏదో కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. అతడు నేర్చుకునే ప్రతి అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాక్కునే ఉంటాడన్నారు. ప్రతి విద్యార్థి గురువును దైవంగా భావిస్తూ.. తన భవిష్యత్తుకు ఆయన అనుభవాన్ని వారధిగా చేసుకుని ముందుకు సాగాలనిసూచించారు. పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తరువాత గురువు ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపాయి. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాహ్నవి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## తుపాకుల ఎలగొండ స్వామి ఆధ్వర్యంలో డాక్టర్ తుమ్మల యుగంధర్ కు పూలతో ఘన స్వాగతం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక 19వ డివిజన్ స్తంభాన్ని నగర్ శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ 22వ వార్షికోత్సవ భాగంలో ప్రగతి యూత్ వారి ఆధ్వర్యంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ ను ఆహ్వానించడం జరిగింది .డివిజన్ కి మొదటిసారి వచ్చిన కోలాటల నృత్యాలతో ,డప్పులతో ,పూలతో ఘనంగా స్వాగతం పలికారు .అయ్యగారు ఆరతి ఇచ్చి ఆశీర్వదించారు . అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు . అభిమానులు శాలువాలతో సత్కరించారు .సుమారుగా 3000 మంది భక్తులు పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో ప్రగతి సభ్యులు తుమ్మల ఫాలోవర్స్ మునగాల ఉదయ్ , మునగాల బాలు , వడ్డెల్లి లక్ష్మయ్య , చంద్రం , శనిగల రాజారావు , శనిగల వీరస్వామి ,కూరపు నాగేంద్ర ,కల్లూరి మోహన్రావు ,తరుణ్ కుమార్ ,జిల్లేపల్లి రాజేష్ ,రాకేష్ ,పృథ్వీరాజ్ , కృష్ణ , మౌలాలి ,లతీఫ్ ,సలీం ,లౌడియా ,వెంకటేష్ , శ్రీను , డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దంతాల సుధాకర్ ఎంపిక



**కల్లూరు సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా కల్లూ రు మండలం చెన్నూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు డు దంతాల సుధాకర్ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ చే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ 2025కు ఎంపిక అయ్యారు. రేపు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ శిల్ప కళావేదిక లో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిచే అవార్డ్ అందుకున్నట్లు సుధాకర్ తెలిపారు. బడిబాట బైక్ యాత్ర ద్వారా పిల్లల సంఖ్య పెంచడానికి కృషి చేయడం, విద్యాబోధనలో నూతన పద్ధతులు పాటించడం, పాఠశాల అభివృద్ధిలో సమాజాన్ని భాగస్వాములుగా చేయడం, విద్యాభివృద్ధిలో సోషల్ మీడియా వినియోగం., పాఠాలను నాటికల రూపం లోకి మార్చి పిల్లలచే యాక్ట్ చేయించడం, వివిధ రకాల అవగాహన యాత్రలచే సమాజాన్ని జాగృతం చేయడం. మొదలగు అంశాలలో ప్రతిభ చూపడంతో ఈ అవార్డ్ కు తనను ఎంపిక చేసినట్లు సుధాకర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో కేవలం సుధాకర్ మాత్రమే ఎంపిక అవడం పట్ల కల్లూరు మండల విద్యాశాఖాధికారి ప.నివేదిత, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు సుధాకర్ ను అభినందించారు.

## రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన యమ్ పి ఓ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

- మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్!!



**ప్రజా జ్యోతి నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలం చెరువుమాధారం సొసైటీలో రైతులకు యూరియా ఇచ్చే క్రమంలో రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన యమ్ పి ఓ శివా ను విధుల నుండి సస్పెండ్ చేయాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. యమ్ పి ఓ శివా పై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోక పోతే సిపిఐ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం రైతులకు ఒక యూరియా బస్తా ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే జిల్లా కలెక్టర్ రైతులకు సరిపడా యూరియా సప్లై చేయాలని డిమాండ్ చేశారు.